ప్రకాశం జిల్లా తేది:20.07.2024

**జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు పెద్దపీట వేస్తున్న జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు**

**జిల్లాలో ఎవరైనా మహిళలు, పిల్లలుపై అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ గారు**

ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలు పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలకు వెళ్లిన జిల్లా ఎస్పీ గారు సత్వరం ఒక బాధితురాలికి న్యాయం చేకూర్చారు. బాధితురాలు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకున్నారు.

శుక్రవారం ఎస్పీ గారు ఒంగోలులోని ఉమన్ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేయుటకు వెళ్లి అక్కడి పిర్యాదుదారులతో మాట్లాడుతున్న క్రమంలో ఒంగోలుకు చెందిన బాధితురాలు ఒక ఆకతాయి తన కుమార్తెతో (10 సం.) అసభ్యకరంగా ప్రవర్తించగా మరొక వ్యక్తి తన భర్త పై దాడి చేసి పారిపోయినట్లు ఎస్పీ గారి దృష్టికి తీసుకొని వచ్చారు. అంతటా జిల్లా ఎస్పీ గారు సదరు ఫిర్యాదును సావధానంగా విని వెంటనే సీసీఎస్ పోలీసులను రంగంలోకి దించగా వారు తక్షణ దర్యాప్తు చేసి గాలింపు చర్యలు చేపట్టి స్వల్పకాల వ్యవధిలోనే ఒంగోలులోని వంటవారి కాలనీకి చెందిన మిట్ట అనిల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు ఫిర్యాదుపై ఒంగోలు టూ టౌన్ పోలీస్ అధికారులు Cr.No.107/24 U/s 75, 115(2) of BNS, Sec 8 of POCSO Act ప్రకారం కేసు నమోదు చేసారు. గతంలో సదరు వ్యక్తి ఒంగోలు వన్ టౌన్ పీఎస్ లో చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిగా ఉన్నాడు. అతనిపై రౌడీ షీట్ తెరవడం జరుగుతుంది.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా మహిళలు, పిల్లలుపై అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు వారిపై నేరాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

తమ పిర్యాదుపై జిల్లా ఎస్పీ గారు స్వయంగా స్పదించి సత్వరమే తమకు న్యాయం జరిగేలా చేసిన జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీసులకు బాధితురాలు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

